# అంటు వ్యాధులూ-ఇమ్యూనిటీ

కలరా, మశూచికం, సన్నిపాతం, పసిచేస్తాయి. ఒక్కొక్కప్పు డవి వ్యాపిస్తారాలైన క్రిములను ఒక్కచోట ముద్దగా చేస్తుతాయి. ఒక్కొక్కప్పుడు ఆ క్రిములను కరిగిస్తాయి. లేదా ఆ క్రిములు రక్తంలోకి పంపకం చేసే పదార్థాన్ని విరుస్తాయి. ఈ విషాన్ని "టాక్సిన్" అంటాను.

"ఇమ్యూనిటీ" రెండు రకాలు- సహజమూ, కృత్రిమమూ.

కొందరు పుట్టకతోనే కొన్ని వ్యాధులకు అతీతులవుతారు. మరి కొందరు ఒకసారి వ్యాధులకు గురై అయి, తిరిగా ఆ వ్యాధులకు అతీతులుగా తయారవుతారు; వారి శరీరాలు ఆ వ్యాధులకు "ఇమ్యూనిటీ" సంపాదిస్తాయి. కొన్ని కొన్ని అంటు వ్యాధులు పదేపదే వస్తాయి. ఇటువంటి సందర్భాలలో శరీరం "ఇమ్యూనిటీ" సంపాదించదు, అథవా సంపాదించినా అట్టి కాలం అది నిలిచిఉండదు.

ఈ పైన చెప్పినవన్నీ సహజమైన "ఇమ్యూనిటీ"ని గురించి. ఇక కృత్రిమమైన "ఇమ్యూనిటీ" గురించి తెలుసుకుందాం.

ఏ మనిషికైనా ఒక అంటువ్యాధి రాకుండా చెయ్యటానికి "ఇనాక్యులేషన్"లూ, "సీరం"లూ ఇవ్వవచ్చు. ఊళ్లోకి కలరా వస్తే అందరికీ ఇంజెక్షన్ రూపంలో కలరా "ఇనాక్యులేషన్"లు ఇస్తారు. ఇవి ఇవ్వటంవల్ల కలరా రాకుండా ఉంటుంది. ఈ విధంగా కృత్రిమమైన "ఇమ్యూనిటీ" కలిగించటానికి మానవులు ఎంతకాలంగా కృషి చేస్తున్నారో సరిగా తెలియదు. వెయ్యి ఏళ్ల క్రితం జార్జియాలో, మశూచికం పొక్కుల చీము లో గుండుసూదులు ముంచి, వాటితో ఆరోగ్యవంతులను పొడిచేవారట. అలాగే అంటువ్యాధులకు సంబంధించి ఉత్పత్తి అయినప్పుడు, శరీరానికి వ్యాధికీ సంఘర్షణలో వ్యాధి దే పైచెయ్యి అవుతుంది. అప్పుడు "సీరం" ఇచ్చి నట్టయితే అందులోకూడా విరుగుడు ఉంటుంది కనక శరీరం మరింత పటుత్వంతో వ్యాధిని ఎదుర్కొని జయించగలుగుతుంది.

## ప్రజల ఆరోగ్యం

ఈనాడు అనేక అంటువ్యాధులను రాకుండా చెయ్యటానికి "ఇనాక్యులేషన్"లూ, వచ్చిన రోగాలు చికిత్స చెయ్యటానికి "సీరం"లూ ఉన్నాయి. ఈ "సీరం"లను గుర్రాలూ, కుందేళ్లూ మొదలైన వాటినుంచి తయారు చేస్తారు. వాటికి చిన్న చిన్న డోసులలో అంటువ్యాధి క్రిములను ఇచ్చి, క్రమంగా డోసు పెంచుతారు. పెద్ద డోసుకు కూడా జంతువు తట్టుకునే పనుయానికి దాని రక్తంలో "ఆంటీ బాడీస్" పుష్కలంగా తయారై ఉంటాయి. ఆ రక్తంనుంచి "సీరం" తయారుచేస్తారు. ఆ సీరం వ్యాధిగ్రస్తులకు ఇంజెక్షన్ ఇచ్చినట్టయితే వ్యాధి తీసివేసినట్టుగా పోతుంది.

అంటువ్యాధులను చాలా వరకు నివారించవచ్చు, నివారించలేనప్పుడు చికిత్స చేయవచ్చు. ఇందుకు తగిన శాస్త్రపరిజ్ఞానం మానవుడి చేతిలోనే ఉన్నది అయితే ప్రపంచంలో ఇంకా కొన్ని ప్రాంతాల విషయాలు జనాన్ని వంపుతూనే ఉన్నాయి. హారప్ప నాగరికతలో అయిదారువేల ఏళ్ల కితం ఇటుకలతో ఇళ్లనిర్మించబడిన నప్పటికీ ఈ నాడు గుడిసెలలో నివసించే వాళ్లూ, అవి కూడాలేనివాళ్లూఎలాగైతేఉన్నారో, అలాగే అంటువ్యాధులకు సంబంధించి వాళ్లు "పందగార" మాత్రలలో ఎక్కడా నమ్మకమే అనేకమంది బూర్జువా వైద్యులు అర్థం చేసుకోలేదు. అర్థం చేసుకోలేని వారికన్న ప్రమాదకరమైన వాళ్ళు శాస్త్ర విజ్ఞానాన్ని ప్రతిఘటించే వాళ్ళు. ఈ "నిపుణులు"తో చిక్కేమిటంటే వీరికి శరీరారోగ్యం కన్న క్రిములపై ప్రేమ జాస్తి. సంఘ శ్రేయస్సుకన్న పేడించే వారిపై అనురాగం జాస్తి.

జెన్నర్ టీకాలు ప్రారంభించినప్పుడు కొందరు "నిపుణులు" కాకి గోల చేశారు. పశువుల టీకాలు వేయించుకున్నవారు పశువులైపోతారన్నారు. టీకాలు వేయించుకునే వారంతా వాస్తవానికి రోమంతా పొడవు గల శ్రీముఖం వారి చేశారు! అదే విధంగా, మార్క్స్, ఎంగెల్స్ గార్లు సిద్ధాంతాలు సంఘంలో అశాంతిని రెచ్చగొట్టుతున్నాయని కొందరు "నిపుణులు" ఆక్రోశించారు! అసంఖ్యాక ప్రజలు బతుకు తెరువు లేకుండా, బట్టా తిండీ లేకుండా, ఇల్లూ వాకిలీ లేకుండా, నడుపూ ఆరోగ్యం లేకుండా ఉండటం వారికి "శాంతి"లాగా కనిపించింది. ఇప్పుడు కూడా ఇటువంటి "నిపుణులు" ఉండనే వున్నారు. కాని టీకాలు అమలు ఇరుగుతున్న కొద్దీ మశూచి క్రిముల పనితగ్గిపోతున్నట్టు, సోషలిస్టు వ్యవస్థ ప్రత్యక్షంగా బలపడుతున్న కొద్దీ ఈ "నిపుణులు" నీరసించి పోతున్నారు.

కాని ఇటువంటి వ్యక్తులు వ్యాధి క్రిములలాగా తరు వి పాన్ని సంఘ శరీరంలో వ్యాప్తిచెయ్యకుండా వుండరు. ఉదాహరణకు, అమెరికాలో కొందరు "నిపుణులు" భూభారం జాస్తి అవుతుందని, అందుచేత ప్రజలను యుద్ధాలలోనూ, అంటువ్యాధులతోను, ఆకలితోనూ చావ నివ్వాలని సూచిస్తున్నారు. వీళ్లు సామ్యవాదం దాకా రాకుండానే, బూర్జువా ప్రజాస్వామిక సూత్రాలకు సయితం ఎసరు పెడుతున్నారు. ఈ చీడపురుగులు సంఘ శరీరంలోకి వ్యాప్తి చేసే విషానికి సరిఅయిన విరుగుడు శాస్త్రజ్ఞులే. వీరు చెప్పే భూభార సమస్యనుగురించి కాలక్రమాన చర్చింతాం.

## ఆపరేటరులేని సినిమాహాలులు

గామంట్ అండ్ కేపీసంస్థ ప్రొజెక్టర్లు ఆటోమాటిక్ అన్న యంత్రాన్ని తయారు చేశారు థియేటరులో ఆపరేటరు అవసరంలేకుండా హాలు కార్యక్రమాలు — లైట్లువేయటం, ప్రొజెక్టరులో ఫిలిం పెట్టటం, రికార్డులు వేయటం మొదలైనవన్నీ — ఇక కంట్రోలు చేస్తుందట.

## నాట్య కళోద్ధరణ

(8 వ పేజీ తరువాయి)

ప్రోత్సాహము దొరుకుట లేదు. పరిస్థితు లింత విషాదకరంగా వున్ననూ అచ్చటచ్చట 'ఉత్సాహ వంతులైన యువక కళారాధకులు తమకు తోచిన విధమున కళారాధన'జేయుచున్నారు.

ఇదీ నేడు మనదేశములోని లలిత కళల కళారాధకుల పరిస్థితి.

## ఆంధ్ర కళారాధకుల కర్తవ్యం

ప్రభుత్వము అకాడమీ స్థాపించులోగా - మన దేశములోనున్న కృష్ణశాస్త్రీయులు, నట్టువ నాంజీనందరిని ఒకచోట సమావేశపరచి వారియొక్క అనుభవములను కలిసికొని, వారియొక్క అభిప్రాయముల నెరిగి, మనదేశ నృత్యకళను తీర్చదిద్దిన పూర్వపు టొన్నత్యమును దెలుపుపూర్తి, నూతన తేజముతో విలసిల్లు కళను పెంపొందించి ఆంధ్రకళల ప్రశస్తిని ప్రపంచమునకు చాటగలము. నేడు మన కళలగూర్చి మనకు నిరాదరణ కల్గుటకు కారణము మనకు మనదేశములోని కళలగూర్చి సంపూర్ణంగా తెలియకపోవుటయే నని నా అభిప్రాయము. ముందు మనగూర్చి మనం తెలిసికొనుట చాలా అవసరము. వాడుగాని మన కూచిపూడి భాగవతము, దేవదాసీల నృత్య సాంప్రదాయములను ప్రట్లలో ప్రచారము చేయలేము

అట్టి సమావేశము త్వరలో జరిగి అవకాశము లేనిచో అనుభవజ్ఞులైన కళాకారులు తమ అభిప్రాయములను పత్రికలద్వారా వెల్లడిచేసిన యెంతో మేలు చేకూరును.

ముఖ్యంగా నేడు మనకు కావలసింది ప్రచారకులు. మన కళల స్వరూపము నెరిగి, ఆ కళల దివ్యసందేశమును వాడవాడల ప్రచారముచేసే యువకళాకారులు కావాలి. వాడుగాని మన కళల ఔన్నత్యం ఆంధ్రులకు, అటుపై ప్రపంచానికి చాటలేము.

ఏమి లాభమని సందేహించే సోదరులకు నా మనవి. భవిష్యత్ చరిత్రకారుడు మనలగూర్చి ఒక వాక్యం వ్రాస్తే చాలునా; పోదునా;

# సుంచోంగ్ డైరీ

[ 3 వ పేజీ తరువాయి ]

భయంలేదనుకున్నాడేమో"అన్నాడు. అతను నాతో నిజం చెప్పలేదని నాకనిపించింది.

పలెపట్టున దాక్కుని ఉన్నప్పుడు ఏ బాతోచక అస్తమానం నిద్రపోయే వాణ్ణి. తొంగోక్కు వచ్చాక ఈ అలవాటు పోగొట్టు కోవటానికి హిరోసాన్ అనే అమెరికన్ నుందు అలవాటు చేసుకున్నాను. యుద్ధ మయినప్పటినుంచీ ఈ మందు వాడుకలోకి వచ్చింది కడుపులోకి తీసుకునే కన్న ఇంజెక్షన్ తీసుకుంటే అది బాగా పనిచేస్తుంది. రాత్రిపూట పనిచేసే "పాన్ పాన్" అమ్మాయిలూ, దొంగలూ, తనితిరులూదాన్ని విరివిగా సేవిస్తారు. దానివల్ల కాలక్రమాన నరాల జబ్బులూ, మానసికదౌర్బల్యమూ ఏర్పడగలవని పత్రికలలో రాశారు. కాని, నేను నమ్మలేదు. హిరోపాన్‌వల్ల మెదడు చెడిపక్షంలో దాన్ని అమ్మనిస్తారా? అది అమెరికన్ సిగరెట్లకన్న కూడా చాలాచౌక.

ఈ మందు నాకు బాగా అలవాటయిపోయింది. అప్పుడప్పుడూ నన్ను పట్టుకునే గుబులును ఇది పోగొట్టేది. గుబులు వచ్చే లక్షణాలు కనిపించినప్పుడల్లా ఒక ఇంజెక్షన్ పుచ్చుకునేవాణ్ణి దాని ప్రభావం ఎంతోసేపు ఉండేది కాదు. రానురాను ఇంజెక్షన్లసంఖ్య పెరిగింది.

నేను తరుచు నగరమధ్యంలో ఉండే పడమటి జంగ్యోవిధికీ, ఇతరవీధులకూ షికారుకెళ్ళేవాణ్ణి ఇక్కడిఇళ్ళలో రకరకాల ఆఫీసులు విరివిగా ఉండేవి. ఇందులో కొన్ని పగటిపూట మూసి ఉండటం గమనించాను. అది రాత్రిపూటే పనిచేసేలాగ కనబడింది. నేను గమనించినమరొక విషయ మేమంటే, చాలా కంపెనీలు యీస్ట్‌ఎరువుల తయారీతోనూ, అమ్మకంతోనూ సంబంధంఉన్నట్టు కనబడింది. మరికొన్ని కుక్కగొడుగులు పెంచుతున్నట్టు కనబడ్డాయి. యుద్ధంఆయాక ఎరువులకూ, కుక్కగొడుగులకూ గిరాకీ తగిలినట్టుంది.

నిర్వ్యాపారత్వంవల్ల నా నరాలు దెబ్బతింటున్న సంగతి ఇయ్ గమనించి, నాకు తన ఆఫీసులో పనిఇస్తానన్నీ, కావలిస్తే కరపత్రాలూ, ధరల కేటలాగులూ పంపేపని చూడమని అన్నాడు. నేను నిరాకరించాను. నేను బతికిఉన్నది ఇటువంటి హేయమైన ఉద్యోగాలు చెయ్యటానికాదు. దుర్భరమైనవి భరించగలనీ, దుస్సహమైనవి సహించ మనీ చక్రవర్తి ఆజ్ఞనిచ్చారు. కానిదాని అర్థం, సామ్రాజ్యం గెలుపొందిన వారి కాళ్ళకింద నలిగిపోతూంటే మనసు సమాధాన పరుచుకుని అవమానానికి తల ఒగ్గమని కాదు. తమ స్వధర్మాన్ని విస్మరించి "పాన్ పాన్" అమ్మాయిల స్థితికి దిగజారిపోయిన సైనికాధికారులను చూసి నేను ఎంతో సిగ్గుపడ్డాను

"యుద్ధం అయిపోయిన తరువాత బతుకుతెరువుకోసం రకరకాల వృత్తులలంబించవలసిన స్థితికి వచ్చిన అధికారులను అంతే కఠినంగా విమర్శించటం భావ్యంకాదు. వాళ్లు గతాన్ని మరచిపోలేదు. సైనికశాఖ కళాశాలకు చెందిన మాజీఅధికారులందరూ సంఘంగా ఏర్పడటానికి అనుమతించబడ్డారు. ఈ సంఘాలు సమావేశమైనప్పుడు అధికారులందరూ చేరి జరిగిన విషయాలు మాట్లాడుకుంటారు. వాళ్ళకు పాకిత్యమూ, సంప్రదాయమూ ఉన్నాయి" అన్నాడు ఇయ్.

"అవును. అధికారులందరూ చేరి జూదం ఆడతారు. వాళ్ళ సమాచారాలు పాన్ పాన్ అబ్బాయిలవి" అన్నాను. నా కన్ను బల్లమీద ఉన్న ఫొటాస్ మొదలైనవారి ఫొటోలపైకి వెళ్ళింది. నేను నిట్టూర్చి, "నేనువాళ్లని స్మరించటానికి కూడా తగను. నేను చావకుండా మిగిలింది చక్రవర్తిని సేవించటానికేగాని నిరర్థకంగా బతకటానికికాదు" అన్నాను.

నా ముందు టేబులుమీద ఉన్న పత్రికలకేసి చూపించాను. అందులో, తంతి తపాలాశాఖవాళ్లూ, ఇతరఉద్యోగులూ ప్రారంభించనున్న సర్వవ్యాప్తమైన నిషేధిస్తూ మకార్థర్ ఉత్తరువు ప్రకటించి ఉన్నది.

"ఎట్లా వైతేనేం అమెరికన్లు ఇక్కడకూడా పనిప్రారంభించారు. పాట్స్‌డామ్ శకం ముగిసినట్లే కనిపిస్తుంది. ఇక కమ్యూనిస్టుల అంతు తేలిస్తారు. ఏ నేమో ఇక్కడగోళ్ళు గిల్లుకుంటూ కూచోవటమూ, ఈ దిక్కుమాలిన గంతు తగిలించుకు తిరగటమూ చేస్తున్నాను. ఇక ఇక్కడి రింపటం నావల్ల కాదు. నేను ప్రాంగణానికి పోయి నా మిత్రులు పడిపోయిన చోటికే..."

"ఆత్మహత్య చేసుకి. నేటందుకు సమయం మించిపోదులే," అన్నాడు ఇయ్ నన్ను కనికరంగా చూస్తూ, "ఈ తరుణంలో నావటు నుంచే వెళ్ళిచ్చి పారిపోవటమే నీతో పనిరావచ్చు. జపానీ కమ్యూనిస్టులతో పోట్లాడటం మటుకుకాదు. అది చూసేటందుకు వేరే ఉన్నారు. మనం జోడియ వ్యవహారాలలో కేలు పెట్టి కెలకటంలో అర్థంలేదు. నీకు స్పెషల్ సర్వీస్ అనుభవంచాలావుంది. మరవకు. నీకు చేసేటందుకు పనిచూడ్డామనే నిన్ను తోడ్కొని రమ్మన్నాను. చిక్కాక్కడ వచ్చిందంటే నువు బయటపడటానికీలేదు. దీనికేం చెయ్యాలో నాకు నిజంగా పాలుపోకుండాఉంది..."

ఈ సంభాషణ జరిగిన వారానికి, జనరల్ స్టాఫ్‌లో తనతో కలిసి పనిచేసిన మిత్రులు కొందరు హైకాపోతున్నట్టు ఇయ్ నాతో చెప్పాడు. వాళ్లుతాయ్యువాన్‌కు వెళుతున్నారు. అక్కడ, నార్త్‌ల్ యెన్‌షిహాన్ హెడ్ క్వార్టర్స్‌లో మేజర్ జనరల్ యాన ఒక నాయకత్వంకింద మా ఆఫీసర్లు కొందరు పనిచేస్తున్నారు.

"లాంగుబాటుఅనంతరం వారంతా అక్కడే ఉండిపోయారు. వాళ్ళు తనకు సైనిక సలహాదారుల్లా ఉండటానికి యెన్‌షిహాన్ అమెరికన్ అనుమతి సంపాదించాడు. కాస్త ఓపిక పట్టినంటే నీకుకూడా పనిచేసే అవకాశం దొరక్కపోదు. నువు దాక్కోవలసినదానటం చిక్కొచ్చి పడింది...అమెరికన్లు ఏడైనాక్షమించటానికి సిద్ధంగా వున్నారుకాని నువు చేసిన నేరాల్లాంటివి మటుకు క్షమించరు" అంటూ ఇయ్ తల అడ్డంగా తిప్పాడు.

# సినిమా

## విక్రమ స్టూడియోస్ మార్కండేయ చిత్ర ప్రారంభోత్సవాలు

ఆంధ్రులకు లోగడ 'మాగోపి,' 'తెనాలి రామకృష్ణ' చిత్రములను సమర్పించిన విక్రమ్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ బి. యస్. రంగారావు నిన్న మద్రాస్‌లో "విక్రమ్ స్టుడియోస్"ను ప్రారంభించారు.

వారి 'మార్కండేయచిత్రం' తెలుగు, అరవం, కన్నడ భాషలలో తయారు చేయుటకుగాను శుభసూచకంగా నిన్ననే శ్రీ వాసన్ గారిచే స్విచ్ ఆన్ చేయబడినది. విక్రమ్ వారికి రంగా లేబరేటరీస్ అనేది యిదివరకే కలదు. ఈ స్టుడియో నిర్మాణంతో విక్రమ్ ప్రొడక్షన్స్ మరింత చక్కటి చిత్రాలను అందించగలదని అందరూ ఆశించుచున్నారు.

## 'తుఫాన్ బార్ దీయా'

ప్రసిద్ధ డైరెక్టరు, నిర్మాత అయిన

రాజకపుల్ వారి 'తూఫాన్ బోర్ దీయా'లో సతీష్ వ్యాస్

# చైనా సహకారసంఘాలు

(4 వ పేజీ తరువాయి)

పనిఅంతా పూర్తిచేసినతర్వాత సభ్యులు తమ మిగతాకాలాన్ని తమ ఇష్టంవచ్చినట్లు వుపయోగించుకోడానికి స్వేచ్ఛవుంది. సహకారసంఘాల ఆదాయాన్ని ఒకప్రక్క సభ్యుల సాలీనా ఆదాయాన్ని పెంచే విధంగానూ, మరొక ప్రక్క సహకార సంఘ సమిష్టి ఆస్తి, ధనము పెంపొందే విధంగానూ సహకారసంఘాల ఆదాయాన్ని పంచిపెట్టాలని, నిబంధనావళిలోవుంది. సహకారసంఘ వృత్తి అంతగా పెరగకపోతే వ్యక్తిగతసభ్యుల ఆదాయం లెగ్గకుండా పెరిగేందుకుగాను, సమిష్టినిధికి తక్కువ జమకట్టాలి.

ప్రభుత్వ, సమిష్టి, భవిష్యత్ ప్రయోజనాలు, స్థానిక, వ్యక్తిగత, వర్తమాన ప్రయోజనాలతో ప్రధానంగా మేళవించి వున్నాయి. కాని కొంతమందికు, వాటిలో పరస్పర వైరుధ్యాలూ వున్నాయి. సహకార సంఘాలలో చేరినందువలన తమవ్యక్తిగత ఆదాయం పెరుగుతుందని, సాధారణంగా సహకారసంఘాల్లో వ్యక్తులు చేరారు. ప్రధానంగా ఆకారణంవల్లనే వారు సామూహికీకరణను బలపరుచుతున్నారు. మరొకప్రక్క, సహకార సంఘ అధికారులు తమకు తమ సంఘాలకు మంచిపేరు రావాలనీ, ఎక్కువ సమిష్టిఆస్తి తమ సంఘాలకు సంపాదించాలనీ ప్రయత్నిస్తారు. సమిష్టి ఆస్తి మరింత అధికం చేయడంఅంటే, సహకార సంఘ సభ్యుల వ్యక్తిగత ఆదాయాన్ని తగ్గించడం అన్నమాట. సోషలిస్టు విప్లవ వెల్లువలో, సమిష్టి ప్రయోజనాలపట్ల ఎక్కువ శ్రద్ధ, వ్యక్తి ప్రయోజనాలపట్ల తక్కువ శ్రద్ధ చూపడం జరిగింది. అదే నేటి సమస్య. అందుచేత, వ్యక్తుల ప్రయోజనాలనుగురించి మరింత శ్రద్ధ వహించవలసిందని ఈ అధికారులకు జ్ఞాపకంచేయవలసి వుంటుంది. తమ వ్యక్తి ప్రయోజనాలను మాత్రమే నొక్కిచెప్పి, సమిష్టిప్రయోజనాలను, ప్రభుత్వ ప్రయోజనాలను చూడకుండడం, సహకారసభ్యులకు కూడా సరియైనదికాదు.

### 6. సహకారసంఘాల నిర్వహణలో ప్రజాతంత్రపద్ధతులను బలపరచుట – నిరంకుశత్వాన్ని, పెత్తనం చెలాయించే పద్ధతిని వ్యతిరేకించుట.

సహకారసంఘాలలో పరిపాలనా కమిటీలు, వృత్తిత్రిజట్టులు, వృత్తి ముఠాలు వున్నాయి. వివిధ స్థాయిలలో వున్న ఈ సంఘాలు, సమిష్టి వృత్తి నిర్వహణకు చాలా అవసరం. వాటికి చాలా అవకాశాలున్నాయి. కాని మరికొన్ని అవరోధాలు కూడా వున్నాయి. ఈ అవరోధాల వల్ల, నిరంకుశత్వం వృద్ధిపులు జారీ చేసేపద్ధతి సులభంగా పెరగవచ్చు. అందుచేతి వున్నతస్థాయి సహకార సంఘాల నిబంధనావళిలో మొదటి అధ్యాయం (సాధారణ సూత్రాలు) 8 వ అధ్యాయం (రాజకీయ కార్యకలాపం), 10 వ అధ్యాయం (పరిపాలనాసంస్థలు) నిబంధనలలో సహకార సంఘాలను ప్రజాతంత్రంగా నిర్వహించాలని స్పష్టంగా తెలియజేయబడింది. ఇది సహకారసంఘాల నిర్వహణకు సాధారణ సూత్రం అని తెలియజేయబడింది. సహకార సంఘాలలో ప్రధానమైన రాజకీయ కర్తవ్యాలలో ఒకటి నిరంకుశత్వాన్ని, పెత్తనం చెలాయించడాన్ని ఎదిరించడమని స్పష్టం చేయబడింది. సంఘ నిర్మాణ విషయంలో కూడా ఇలాంటి నిబంధనలే వున్నాయి సహకారసంఘ సభ్యులు అసెంబ్లీ పాత్రను హెచ్చించి, దాని అధికారాన్ని పెంచారు ముఖ్యసమస్యలపైన నిర్ణయాలను తీసుకోవాలంటే, అసెంబ్లీకి హాజరయిన సభ్యులలో మూడింట రెండువంతుల సభ్యుల అనుమతి తీసుకోవాలి. అసెంబ్లీని సకారణమైన ఇబ్బందులవల్ల సమావేశపరచడానికి వీలులేకపోతే, దాని అధికారాలను, విధులను సహకార సభ్యుల కాంగ్రెస్ నిర్వర్తించుతుంది. 56 వ నిబంధనలో, ప్రతినిధులసంఖ్య చాలా స్వల్పంగా వుండరాదనీ, ప్రతినిధులను ఉత్పత్తి యూనిట్‌లు ఎన్నుకోవాలనీ, కాంగ్రెస్ మరు పూర్వ ఉత్పత్తిజట్టులు లేక ప్రాంతీయజట్టులు వేర్వేరుగా సర్వసభ్య సమావేశాలు జరిపి సభ్యుల అభిప్రాయాలనుతీసుకోవాలనీ, కాంగ్రెసు తర్వాత దాని తీర్మానాలను గురించికూడా వారికి తెలియజేయాలని స్పష్టీకరించబడింది.

### 7. సహకార సంఘాలలో వివిధజాతుల ఐక్యతా సమస్య.

చైనా వివిధ జాతులతో కూడిన దేశం. అందులో 47,60 నిబంధనలలో అందుకు సంబంధించిన అంశాలున్నాయి.

ఇంతేగాక సహకార సంఘాల నిర్వహణలో "శ్రమ, పాలుపు"ను గురించి, "పనినిబట్టి ప్రతిఫలం" అనే సూత్రాన్ని గురించి స్పష్టంగా పేర్కొనబడినది. (సమైనా బ్యూరోనుండి)

## రాంతారాంగారి ఫిలింసంస్థ రాజమల్ కళామందిర్, పంచరంగులలో అసమానమైన తమ "ఝుంఝన్ ఝుంఝన్ పాయిల్ బాజే" చిత్రం యావత్ భారత దేశమంతా పొగడబడుచూ, యింకా విజయవంతముగా నడచుచున్న ఈ సమయంలోనే మరొక కొప్ప చిత్రమని చెప్పబడుచున్న 'తుఫాన్ బోర్ దీయా' అనే హిందీ చిత్రమును ఉత్తరదేశములో విడుదల చేశారు.

జూన్ 29 నుండి ఆంధ్రలోకూడా విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నములలో ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లయిన విజయావారు వైచిత్రమును సమర్పించారు.

తెలుగులో "గాలిలో దీపము"ని పైచిత్రముయొక్క నామమని చెప్పవచ్చును తల్లిదండ్రులులేని అన్నాచెల్లెళ్ళ కథయిది. వారి జీవితాలకు దారీతెన్నూ లేదు. అయినా కుర్రవాడు చలించని ధైర్యంతో ముందుకు అడుగువేస్తాడు. అనేక కష్టాల నెదుర్కోవలసి వస్తుంది. అయినా ఆశతో పెనగులాడుతాడు. చెల్లెలి గుడ్డితనాన్ని పోగొట్టుటకోసం తాడు. చెల్లెలిని ప్రేమించిన వానిని బ్రతికించుకుంటాడు. తను బ్రతికి బయట బడతాడు. ఇదీ యీ చిత్రంలో కథ.

ఇందులో అన్నాచెల్లెళ్లుగా, సతీష్ వ్యాస్, నందా అనేవారు నూతనంగా నటించారు. డైరెక్షన్: శాంతారాం గారి కుమారుడైన ప్రభాత్ కుమార్, సంగీతం: వసంత్ దేశాయి.

### "మేలుకొలుపు"

ఆనందా ప్రొడక్షన్స్‌వారి "మేలుకొలుపు" చిత్రం త్వరలోనే ఈ నెలలో విడుదల కావచ్చునని డిస్ట్రిబ్యూటర్లయిన చక్రియావారి ద్వారా తెలియవస్తున్నది. డైరెక్టర్: కె. ప్రకాశరావుగారు. జి. వరలక్ష్మి, జమున, శ్రీరాం, వి. యస్. ఆర్. మున్నగువారు నటించారు.

### "సదారమ" (తెలుగు)

ఎ. వి. యం. వారి 'సదారమ' తెలుగు చిత్రం జూన్ నెలలోనే విడుదల కావలసింది. కాని నిర్మాతలు కొంత రీషూటింగ్ అవసరమని తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. బహుశావచ్చే నెలలో విడుదల కావచ్చునని డిస్ట్రిబ్యూటర్లయిన విజయావారు అంటున్నారు.

### చిరంజీవులు

వినోదావారి "చిరంజీవులు" చిత్రాన్ని, జూలై 18 వ తేదీన విడుదలచేయడానికి నిశ్చయించినట్లు తెలుస్తోంది. యస్. టి. రామారావు, జమున ఇందులో నటిస్తున్నారు. హిందీచిత్రం "మేలా"ను ఆధారంగా తీసుకొని ఈ చిత్రాన్ని తీశారట.

### చెంచులక్ష్మి

బి. ఎ. సుబ్బారావుగారి చెంచులక్ష్మి చిత్రనిర్మాణానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గత నెల 24 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. భానుమతి మొదలయినవారు నటిస్తున్నారు.

### సాంధివారి కొత్తచిత్రం

సాంధివారు తమ కొత్తచిత్రానికి ఈ నెల 15 న సెట్లపైకి వెళ్లారట అప్పుడే కొన్నిపాటలు రికార్డుచేశారు. అక్టోబరులో విడుదలచేయాలని ప్రయత్నించుతున్నారట

## చార్లీచాప్లిన్‌పై అమెరికన్ ప్రభుత్వం అభియోగం

11 లక్షల డాలర్ల ఆదాయపుపన్ను 1953 సంవత్సరానికి ఇవ్వలేదంటూ స్విట్జర్‌లాండ్‌లో అమెరికా ప్రభుత్వం చాప్లిన్‌పై దావా వేస్తున్నది.

(ఈ కాలంలో చార్లీ చాప్లిన్ అమెరికాలో లేడు).

## రష్యాచిత్రం "అమ్మ" హిందీలో డబ్బింగ్

రష్యన్ వర్ణచిత్రం "అమ్మ" బొంబాయిలో సెన్సార్ చేయబడింది. సుప్రసిద్ధ రచయిత గోర్కీ వ్రాసిన నవలను ఆధారంగా చేసుకొని ఈ చిత్రం తీయబడింది. దానిని హిందీలో డబ్ చేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ప్రయత్నించుతున్నారు.

## తెలుగు చిత్రాల నిర్మాణంలో మార్పు

సెట్లు మీదకుపోయిన తర్వాతకూడ స్క్రిప్ట్‌లో మార్పులుచేసే పద్ధతిని తెలుగు నిర్మాతలు క్రమంగా వదలివేస్తున్నారట. ఇది శుభసూచకమే కాని నిర్మాణంలో మందకొడితనం కనపడుతూంది. దానికి కారణ ప్రముఖతారలు అన్ని సినిమాల్లోనూ నటించడమే. అంతేగాక, కొన్ని స్టుడియోలోని లేబరేటరీలో రద్దీ కూడా హెచ్చుగా వున్నట.